TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్: 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 260 | శనివారం 12-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## కొల్హాపూర్ వెళ్లినా 'మాధురి' బాధ్యత కొనసాగుతుంది: వంతారా



మిగతాది 2లో

జామ్‌నగర్: కొల్హాపూర్‌లో అందరూ 'మహాదేవి'గా పిలుచుకునే మాధురి అనే ఏనుగు పట్ల తమ బాధ్యత మున్ముందు కొనసాగుతుందని వంతారా సంరక్షణ కేంద్రం స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఆదేశాల మేరకు మాధురి తిరిగి కొల్హాపూర్‌కు వెళుతున్న నేపథ్యంలో ఓ ప్రకటన విడుదల చేసింది.



## సీమాంతర ఉగ్రవాదంతో దశాబ్దాలుగా పోరాడుతూనే ఉన్నాం: మోదీ

- 9/11 దాడులకు 25 ఏళ్లు
- మృతులకు మోదీ నివాళి
- ఉగ్రవాదంపై భారత్ పోరాటం
- సీమాంతర ఉగ్రవాదమే ముప్పు
- ఉగ్రవాద రహిత భవిష్యత్తుకు పిలుపు
- 9/11లో దాదాపు 3,000 మంది మృతి

మిగతాది 2లో

## పుతిన్‌కు కానుకగా 'తిరుక్కురళ్'.. ఏమిటిది?



మిగతాది 2లో

- మోదీ--పుతిన్ భేటీ
- పుతిన్‌కు 'తిరుక్కురళ్' కానుక
- రష్యన్ భాషలో తిరుక్కురళ్
- గ్రంథంలో 1330 ద్విపదలు
- నైతికత, పాలనపై బోధనలు
- 2,000--2,500 ఏళ్ల నాటి రచన

# విద్యకే తొలి ప్రాధాన్యం..

## చదువుతోనే తలరాత మారుతది: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: విద్యాశాఖకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యతో పాటు నైపుణ్య శిక్షణకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. విద్య ఒక్కటే మన తలరాతను మార్చగలదని, భవిష్యత్‌లో వెలుగులు తీసుకొచ్చేది విద్యేనని అన్నారు.నెహ్రూ వేసిన పునాదులపైనే ప్రస్తుతం విద్యాసంస్థలు నడుస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రతి గూడెంలో సింగిల్ టీచర్ స్కూల్ ఏర్పడిన పరిస్థితి ఉందని సీఎం అన్నారు. ప్రతి మూడు కిలోమీటర్ల పరిధిలో ప్రాథమిక పాఠశాల ఉండేలా విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.విద్యతో పాటు విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. పేజి 2లో ▶



## 22ఏ పొరపాటు కాదు..

### దురుద్దేశంతో చేసిన దుర్మార్గం: హరీశ్‌రావు



మిగతాది 2లో

- 22ఏపై హరీశ్‌రావు ఆగ్రహం
- దురుద్దేశంతోనే 22ఏ: ఆరోపణ
- భూములు నిషేధ జాబితాలోకి
- ప్రజల ఆస్తులు తొలగించాలి
- పొంగులేటి రాజీనామా చేయాలి
- జ్యుడీషియల్ విచారణకు డిమాండ్
- 22ఏ తొలగించే వరకు పోరాటం

## అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు..

## అప్రమత్తమైన ప్రభుత్వం



మిగతాది 2లో

## హైదరాబాద్‌లో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఐటీ సంస్థల ఆసక్తి:



హైదరాబాద్: నగరంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఐటీ సంస్థల ఆసక్తి చూపుతున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఐదో రోజు ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు."టైర్-2 సిటీల్లోని ఐటీ టవర్లలో సంస్థల ఏర్పాటుకు ముందుకు రావట్లేదు. జిల్లాలోని ఐటీ టవర్ల సమీపంలో మౌలిక వసతులపై ఆలోచిస్తున్నారు. ఈ ఏడాదిలో 65 జీసీసీలు తీసుకొచ్చాం.

మిగతాది 2లో

## వాట్సప్ మెసేజ్‌లపై ఉన్న శ్రద్ధ.. దస్త్రాలు చూడటంపై లేదా?: చంద్రబాబు




- అధికారులపై చంద్రబాబు ఆగ్రహం
- వాట్సప్‌పై శ్రద్ధ.. ఫైళ్లపై లేదా?
- ఫైళ్ల జాప్యంపై సీఎం సీరియస్
- పెండింగ్ దస్త్రాలపై వివరణ కోరాలి
- 360ి పనితీరు సమీక్ష: హెచ్చరిక
- నిర్ణయాల్లో వేగం పెంచాలని సూచన

మిగతాది 2లో

## వేడినీళ్ల బకెట్లో కూర్చున్న చిన్నారి మృతి

అభం శుభం తెలియని ఓ చిన్నారి వేడినీళ్ల బకెట్లో కూర్చొని తీవ్రగాయాలపాలైంది.



02

## ఆర్మీ ఆయుధాలను గుంత తీసి పాతిపెట్టిన హవల్దార్..

### వివరాలు వెల్లడించిన డీజీపీ

హైదరాబాద్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.

"ఆగస్టు 31న మద్రాస్ రెజిమెంట్‌లోని బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో ఆయుధాల చోరీ జరిగింది. పిస్టల్స్, మ్యాగజైన్లు,

02





## మత్స్యకారులకు చిక్కిన భారీ పండుగప్ప..!

యానాంలో భారీ పండుగప్ప చేప 20 కేజీల చేప వలకు చిక్కింది వేలంలో రూ.15 వేల ధర

02

## అసెంబ్లీకి వెళ్తుంటే యుద్ధ వాతావరణం సృష్టించారు: సబితా ఇంద్రారెడ్డి

- అసెంబ్లీ వద్ద యుద్ధ వాతావరణం
- మహిళా ఎమ్మెల్యేలపై దాడి: ఆరోపణ
- జుట్టు పట్టుకుని లాగారు: సబిత
- ఎమ్మెల్యేలకు గాయాలు
- ఎన్‌హెచ్‌ఆర్సీకి బీఆర్ఎస్ ఫిర్యాదు
- బాధ్యులపై చర్యలకు డిమాండ్



మిగతాది 2లో

# సంపాదకీయం

## ఎవరి కోసం ఈ బ్యాంకింగ్ సంస్కరణలు?

మన దేశ ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థలో పెనుమార్పులు జరగబోతున్న సంకేతాలు, ప్రకటనలు అనేకం చూస్తున్నాం. ప్రభుత్వ బ్యాంకుల సేవల మీద ఆధారపడ్డ విస్తృత ప్రజానీకం, మధ్యతరగతి మేధావివర్గం, ప్రజాస్వామ్యవాదులు, చిన్న--మధ్యతరహా పరిశ్రమల అధిపతులు మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకోవాలి, స్పందించాలి. ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఉన్న పొదుపు ప్రజలది. బ్యాంకుల మూలధనం (కాపిటల్) ప్రజలు కట్టిన పన్నుల ఆదాయం నుంచి సమకూర్చినది. లక్షల కోట్ల రూపాయల లాభాలు ఉద్యోగుల శ్రమశక్తితో సంపాదించినవి. భారత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటిస్తున్న 'వికసిత్ భారత్--2047' సాధనలో బ్యాంకుల పాత్ర ఎలా ఉండాలో అధ్యయనం చేయడం కోసం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2026--27 బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. తదనుగుణంగా, ఆగస్టు 17, 18 తేదీల్లో ఆర్థికమంత్రిత్వ శాఖ నిర్వహించిన ప్రభుత్వరంగ బ్యాంకుల శిఖరాగ్ర సమావేశం ఆ ఉన్నతస్థాయి కమిటీకి నివేదించాల్సిన ప్రతిపాదనల మీద చర్చించింది. దీనికితోడు ప్రధానమంత్రి తన స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో ప్రపంచస్థాయి ఐదు పెద్ద బ్యాంకులలో కనీసం ఒక భారతీయ బ్యాంకు ఉండాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవన్నీ బ్యాంకింగ్ రంగంలో పెనుమార్పులకు సంకేతం. అద్భుతమైన ఈ నినాదాల వెనుక దాగి ఉన్న నిజాలేమిటి?

ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఉన్న పొదుపు (డిపాజిట్లు)లో 60శాతం పైగా సొమ్ము సామాన్యులు, ఉద్యోగులు తమ భవిష్యత్తు కోసం, పిల్లల చదువులు, పెళ్లిళ్లకోసం దాచుకున్నదే. ఈ కష్టార్జితాన్ని సేవింగ్స్ ఖాతాలో పెట్టుకుంటే బ్యాంకులు చెల్లించే వడ్డీ 2.5 శాతం నుంచి 2.7శాతం. అదే ఫిక్స్‌డ్ డిపాజిట్ అయితే 6.5శాతం. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ సంవత్సరం ద్రవ్యోల్బణం 6శాతానికి చేరువలో ఉంది. అంటే ప్రతి ఏటా సామాన్యుడు దాచుకున్న పొదుపు విలువ తగ్గుతోంది తప్ప, రూపాయి విలువకు రక్షణ లేదు.

బ్యాంకు రుణాల విషయంలో కూడా ప్రజలు ఆర్థికదోపిడీకి గురవుతున్నారు. సంస్కరణల పేరుతో బ్యాంక్ విధానాలలో వచ్చిన మార్పులే దీనికి కారణం. బ్యాంకులు మొత్తం ఇచ్చే రుణాలలో 40శాతం ప్రాధాన్యతా రంగాలైన వ్యవసాయం, చేతి వృత్తులు, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ఇవ్వాలి. ఈ రుణాలు ఇవ్వని బ్యాంకుల మీద ఒకప్పుడు పెనాల్టీలు వేసేది రిజర్వ్ బ్యాంక్. కానీ బ్యాంకింగ్ సంస్కరణల అమలుతో మైక్రోఫైనాన్స్ కంపెనీలకు, నాన్--బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలకు (ఎన్‌బీఎఫ్‌సీ) ఇచ్చిన రుణాలనే ప్రాధాన్యతా రంగాలకు ఇచ్చినట్టుగా పరిగణించడం మొదలయ్యింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు రైతులు, సామాన్యులకు ఇవ్వవలసిన రూ.14 లక్షల కోట్ల సొమ్మును ఎన్‌బీఎఫ్‌సీలకు ఇచ్చాయి. ఇదే సొమ్మును మైక్రోఫైనాన్స్ కంపెనీలు, ఎన్‌బీఎఫ్‌సీలు సామాన్య ప్రజలకు అప్పుగా ఇచ్చి, 20--30శాతం వడ్డీ వసూలు చేస్తూ వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తున్నాయి. ఆ రుణభారం, అప్పుల ఊబి నుంచి బయటపడలేక అనేక కుటుంబాలు బలవన్మరణానికి పాల్పడుతున్న వార్తలు నిత్యం చూస్తూనే ఉన్నాం. బ్యాంకులే నేరుగా అప్పులివ్వొచ్చుగా... మధ్యలో ఈ మధ్యవర్తులెందుకు? వైపరీత్యం ఏమిటంటే బ్యాంకులలో తన పొదుపు సొమ్ము దాచుకునే సామాన్యుడు ఒకవైపు దోపిడీకి గురవుతున్న రుణదాత. రెండోవైపు ఎన్‌బీఎఫ్‌సీల వద్ద అధిక వడ్డీ దోపిడీకి గురయ్యే రుణగ్రహీత. ఈ దోపిడీలను కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఎందుకు అనుమతిస్తున్నాయి? దీనికితోడు, గత ఐదేళ్ల కాలంలో ఖాతాలో మినిమం బ్యాలెన్స్ లేదనో, తగిన బ్యాలెన్స్ లేకుండా చెక్కులు ఇచ్చారనో, ఇంకా అనేక కారణాలతో

## విద్యకే తొలి ప్రాధాన్యం..

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ విద్యావిధానం ప్రస్తుతం మనకు అందుబాటులోకి వచ్చిందని, ప్రపంచంతో పోటీ పడే పరిస్థితిలో మనం ఉన్నామని సీఎం పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన విధానాలను ప్రభుత్వం అనుసరిస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. పేదలు, దళిత వర్గాలు నేడు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి చదువే ప్రధాన కారణమన్నారు. కొన్ని సామాజిక వర్గాలు గతంలో గొర్రెలు, మేకల పెంపకం వంటి సంప్రదాయ వృత్తులకే పరిమితమై చదువులకు దూరమయ్యాయని సీఎం వ్యాఖ్యానించారు. ఆస్తులు ఉన్నప్పటికీ చదువుకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో కొన్ని వర్గాలు వెనుకబడ్డాయని చెప్పారు.చదువు ఒక్కటే మన తలరాతను మారుస్తుంది అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

దేశానికి ఆదర్శంగా విద్యా విధానం

తెలంగాణలో అత్యుత్తమ విద్యా విధానాన్ని తీసుకొచ్చి దేశానికి ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని సీఎం తెలిపారు. ఇందుకోసం అన్ని వర్గాల నుంచి సూచనలు తీసుకుంటామని చెప్పారు. విద్యారంగంలో ఆధునిక విధానాలను తీసుకురావడానికి విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి కమిషన్ సభ్యులు అందించే విలువైన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు.

విద్యాశాఖకు ప్రభుత్వం క్రమంగా బడ్జెట్ కేటాయింపులు పెంచుతోందని సీఎం వివరించారు. 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు 6.53 శాతం కేటాయించామని తెలిపారు. 2024-25లో విద్యపై 7 శాతానికి పైగా ఖర్చు చేశామని చెప్పారు. 2025-26లో విద్యపై 8 శాతానికి పైగా ఖర్చు చేశామని వెల్లడించారు. 2025-26లో విద్యకు రూ.23,729 కోట్లు కేటాయించామని తెలిపారు. 2026-27లో విద్యాశాఖకు రూ.27,663 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.భవిష్యత్‌లో రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు 15 శాతం నిధులు కేటాయించాలన్నది తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.గత మూడేళ్లలో విద్యాశాఖ కోసం రూ.7,554 కోట్లు అదనంగా ఖర్చు చేశామని సీఎం తెలిపారు. 2023-24లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యకు రూ.18,955 కోట్లు కేటాయించిందని, తమ ప్రభుత్వం 2025-26లో రూ.23,729 కోట్లు, 2026-27లో రూ.27,663 కోట్లు కేటాయించిందని వివరించారు.

### విద్యాశాఖపై నాకున్న ఆసక్తితోనే నా దగ్గర

విద్యాశాఖపై తాను సమీక్ష నిర్వహిస్తే 'విద్యాశాఖ మంత్రి సమీక్ష' అని కాకుండా 'సీఎం సమీక్ష' అని అంటున్నారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేరని కొందరు విమర్శిస్తున్నారని, అయితే అంతకుమించి తానే విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖపై తనకున్న ఆసక్తి కారణంగానే ఆ శాఖను తన వద్ద ఉంచుకున్నానని తెలిపారు.పేదలకు మేలు జరగాలనే ఉద్దేశంతోనే విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నానని సీఎం స్పష్టం చేశారు.

### రాష్ట్రంలో 24,966 ప్రభుత్వ పాఠశాలలు

రాష్ట్రంలో మొత్తం 24,966 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 19,79,614 మంది విద్యార్థులు, 1,24,456 మంది ఉపాధ్యాయులు ఉన్నారని వివరించారు.

## వేడినీళ్ల బకెట్లో కూర్చున్న చిన్నారి మృతి

మొదటిపేజీ తరువాయి

కాటేదాన్: అభం శుభం తెలియని ఓ చిన్నారి వేడినీళ్ల బకెట్లో కూర్చొని తీవ్రగాయాలపాలైంది. కొద్దిసేపటికే చికిత్స పొందుతూ మృతిచెందింది. మైలార్‌దేవుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన రాములుకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఏడాది క్రితం ఈ కుటుంబం మైలార్‌దేవుపల్లి ప్రగతికాలనీకి వలస వచ్చి.. అద్దె ఇంట్లో ఉంటోంది. రాములు వ్యాను డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి పదిన్నరకు ఇంటికి వచ్చాడు. పరిశ్రమలో కార్మికురాలిగా పనిచేస్తున్న తల్లి కూడా విధుల నుంచి అప్పుడే వచ్చింది. ఇద్దరూ స్నానం చేయాలని వేడి నీళ్ల కోసం బకెట్‌లో కరెంటు హీటర్ పెట్టారు. నీళ్లు వేడెక్కి ఉన్నాయి. వంట పనుల్లో తల్లిదండ్రులు మునిగిపోయారు. అదే సమయంలో చిన్న కుమార్తె మానస(4) ఆడుకుంటూ ఆ బకెట్‌లో కూర్చుండిపోయింది. కేకలు పెట్టడంతో తండ్రి వచ్చాడు. అప్పటికే బాలికకు తీవ్రగాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతిచెందింది.

## వాట్సప్ మెసేజ్‌లపై ఉన్న శ్రద్ధ.. దస్త్రాలు చూడటంపై లేదా?: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: వాట్సప్ మెసేజ్‌లపై చూపిస్తున్న శ్రద్ధ శాఖాపరమైన దస్త్రాల క్లియరెన్స్‌పై ఎందుకు ఉండటం లేదంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్లు లేకుండా కొన్ని గంటలు కూడా ఉండలేకపోతున్నారా అని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ల సదస్సుకు గైర్హాజరు కావడానికి ఎంత ధైర్యం అని మండిపడ్డారు. మంత్రులు, సెక్రటరీలు, హెచ్‌ఓడీలు, జిల్లా కలెక్టర్ల స్థాయిలో ఫైళ్లు క్లియర్ కావడానికి పడుతున్న సమయాన్ని సీఎం స్వయంగా వెల్లడిస్తూ.. నిర్ణయాల్లో జాప్యాన్ని ఏమాత్రం సహించబోనని స్పష్టం చేశారు.

హెచ్‌ఓడీల వద్ద దస్త్రాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయని నిలదీసిన సీఎం.. ఫైళ్లు పెండింగ్‌లో పెట్టే అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అధికారుల పనితీరుపై 360 డిగ్రీల ఒపీనియన్లు తీసుకుంటానని హెచ్చరించారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, పయ్యావుల కేశవ్ వద్ద దస్త్రాల క్లియరెన్స్‌కు ఎక్కువ సమయం పడుతోందని సీఎం ప్రస్తావించారు. తాను కూడా కొన్ని ఫైల్స్ క్లియర్ చేయడానికి నాలుగు రోజులు తీసుకుంటున్నానని చెప్పిన చంద్రబాబు.. హోంమంత్రి సహా ప్రతి ఒక్కరూ నిర్ణయాల వేగాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వంలో ఫైల్ కదలికకు పట్టే ప్రతి రోజు పాలనపై ప్రభావం చూపుతుందని, అధికారులు వేగంగా స్పందించి ప్రజలకు, ప్రభుత్వానికి ఫలితాలు అందించేలా పనిచేయాలని స్పష్టం చేశారు.

## అసెంబ్లీకి వెళ్తుంటే యుద్ధ వాతావరణం సృష్టించారు:

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల పట్ల కీచకంగా వ్యవహరించారని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు ఢిల్లీలో జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు.

"అసెంబ్లీ వద్ద మాకు జరిగిన అవమానం చాలా బాధ అనిపించింది. మహిళా ఎమ్మెల్యేల జుట్టు పట్టుకుని లాగుతూ అరాచకం సృష్టించే యత్నం చేశారు. కుట్రలో భాగంగానే ఇదంతా జరిగిందని అర్థమవుతోంది. మమ్మల్ని రక్షించేందుకు మా ఎమ్మెల్యేలు ప్రయత్నించారు. ఎమ్మెల్యేలను తోసేస్తే కిందపడిపోగా.. వాళ్లను కూడా తొక్కేశారు. జగదీశ్‌రెడ్డి బీపీ పెరిగి ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు. చాలా మంది శాసనసభ్యులకు దెబ్బలు తగిలాయి. బాధ్యులపై చర్య తీసుకోవాలని మూడు రోజులుగా అడుగుతుంటే అరణ్యరోదనే అవుతోంది. మమ్మల్ని అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకునే అధికారం ఎవరిచ్చారు. ఎవరు ఆదేశాలు ఇస్తే ఆపారని అడుగుతుంటే సమాధానం లేదు. అసెంబ్లీలో మా వాదన వినడానికి కూడా సిద్ధంగా లేరు. మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై డీజీపీ ఆఫీసులో ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందించలేదు" సబితా ఇంద్రారెడ్డి వివరించారు.

## మత్స్యకారులకు చిక్కిన భారీ పండుగప్ప..!

మొదటిపేజీ తరువాయి

యానాం: తూర్పుగోదావరి జిల్లా యానాం గౌతమీ గోదావరిలో శుక్రవారం 20 కేజీల భారీ పండుగప్ప చేప మత్స్యకారుల వలకు చిక్కింది. యానాం రేవులో వేలంపాటలో ధర రు.15వేలకు మత్స్యకార మహిళ కోలాటి దేవి దక్కించుకున్నారు. ఎంతో రుచికరంగా ఉండే పండుగప్ప చేపను యానాం సమీపంలోని కోలంక గ్రామానికి చెందిన వత్సవాయి సత్యనారాయణ వర్మ కొనుగోలు చేశారు.

## ఆర్మీ ఆయుధాలను గుంత తీసి పాతిపెట్టిన హవల్దార్..

మొదటిపేజీ తరువాయి

బ్రిగేడియర్ ఫిర్యాదు మేరకు బొల్లారం పీఎస్‌లో కేసు నమోదు చేశాం. 12 ఆయుధాలు, బుల్లెట్లు, బైనాక్యులర్‌ను చోరీ చేశారు. బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి ఎవరెవరికి అనుమతి ఉందని విచారించాం. ఆర్మ్స్ కోట్ ఇన్‌ఛార్జ్ వినోద్‌కుమార్‌తో పాటు ఆమ్యునేషన్స్ కోర్టు (ఆయుధాగారం) ఇన్‌ఛార్జ్ బల్లి మధులను అనుమానితులుగా విచారించాం. ఎలాంటి ఆధారాలు దొరకలేదు. అనంతరం హవల్దార్లుగా పనిచేసిన ప్రకాశం జిల్లాకు చెందిన టీపీఎస్ రావు, నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మల్లేశ్ అలియాస్ రాజును విచారించాం. మా దగ్గర ఉన్న ఆధారాలతో మల్లేశ్ కదలికల గురించి ప్రశ్నించాం. కదలికల గురించి వాస్తవాలు చెప్పకుండా అతడు దాచిపెట్టాడు. తొలుత విచారణ కోసం మేం పిలిస్తే రాలేదు. ఫోన్ కాల్ లిస్ట్, వాట్సప్ చాటింగ్‌లు డిలీట్ అయ్యాయి. ఆ తర్వాత మల్లేశ్‌ను ప్రశ్నిస్తున్నప్పుడు ఆయన ముఖంలో చెమటలు పట్టి భయం కనిపించింది. కేసు తీవ్రతను ఆయన భార్యకు వివరించాం. ఆమె గట్టిగా ప్రశ్నించడంతో మల్లేశ్ నిజం అంగీకరించాడు. చోరీ చేసిన ఆయుధాలను నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని స్వగ్రామానికి తీసుకెళ్లి గుంతతీసి పాతిపెట్టాడు. వాటిని స్వాధీనం చేసుకున్నాం" అని డీజీపీ వివరించారు.

## హైదరాబాద్‌లో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఐటీ సంస్థల ఆసక్తి:

మొదటిపేజీ తరువాయి

85 శాతం రెంటల్ స్పేసెస్ జీసీసీలతో నిండిపోయింది. జీసీసీల రాకతో రెండేళ్లలో లక్ష కొత్త ఉద్యోగాలు రానున్నాయి. కొత్త జీసీసీ పాలసీ తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. డేటా సెంటర్ల ఏర్పాటుకు రూ.70వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. డేటా సెంటర్ల ఏర్పాటుతో ఎన్ని లాభాలున్నాయో.. అన్ని అనర్థాలు కూడా ఉన్నాయి. ఏఐ వచ్చిన తర్వాత ఉపాధి కల్పన తక్కువగా ఉంది" అని శ్రీధర్‌బాబు వివరించారు.

## అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు.. అప్రమత్తమైన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో కేంద్రీకృతం కావడంతో ఏపీ ప్రభుత్వం(ూఅస్ప్రతీఖ చీవషం) అప్రమత్తమైంది. రానున్న మూడు రోజుల పాటు ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు(ఞఆఅం), దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత (ఖఅస్త్రుశ్రీఖజూబఎఆ ూఅత్ఖ) అధికారులను ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని సూచించారు. తీర ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని, ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు సురక్షితంగా తీరానికి చేరుకోవాలని హోం మంత్రి సూచించారు. అత్యవసర సహాయం కోసం 112, 1070, 1800 425 0101 నంబర్లను సంప్రదించాలని ప్రభుత్వం తెలిపింది.

## పుతిన్‌కు కానుకగా 'తిరుక్కురళ్'.. ఏమిటిది?

మొదటిపేజీ తరువాయి

బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు విచ్చేసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. భారత్ మండపానికి చేరుకున్న పుతిన్‌కు స్వాగతం పలికిన మోదీ.. ఓ పుస్తకాన్ని కానుకగా అందించారు. అదే ప్రముఖ కవి తిరువళ్లూర్ రచనా గ్రంథం తిరుక్కురళ్ . రష్యన్ భాషలోకి అనువదించిన ప్రతిని పుతిన్‌కు మోదీ అందజేశారు.

### ఏమిటీ తిరుక్కురళ్..?

ప్రాచీన తమిళ సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధి చెందిన రచనలలో తిరుక్కురళ్ ఒకటి. ఇందులో నైతికత, ప్రేమ, మంచితనం, సుపరిపాలన, సంపద, మనిషి ప్రవర్తన వంటి అనేక రకాల అంశాలతో కూడిన 1330 ద్విపదలు ఉన్నాయి. దీనిని మొత్తం 133 అధ్యయాలుగా విభజించగా.. ఒక్కోదాంట్లో పది ద్విపదలు ఉన్నాయి. ఓ వ్యక్తి ప్రవర్తన ఎలా ఉండాలి? ఇతరులతో ఎలా వ్యవహరించాలి? అనే విషయాలు మొదలుకొని.. జీవితం, మరణం, వాటిమధ్య ఇమిడి ఉన్న అనేక విషయాలను ఇందులో ప్రస్తావించారు. మొత్తంగా మానవ అస్తిత్వానికి సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తుతూ నీతి వాక్యాలు రాశారు. కేవలం ఇవే కాకుండా పాలకులు, న్యాయం, వ్యవసాయం, పన్నులు, ప్రభుత్వాల గురించి పేర్కొన్నారు. దాదాపు 2వేల నుంచి రెండున్నర వేల సంవత్సరాల క్రితం తిరువళ్లూర్ రాసినట్లుగా భావించే ఈ అమూల్య గ్రంథాన్ని అర్థవంతమైన, నైతిక జీవితాన్ని గడపడానికి ఓ మార్గదర్శిగా అభివర్ణిస్తుంటారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ ప్రచురించిన ఈ రష్యన్ అనువాద గ్రంథాన్నే పుతిన్‌కు మోదీ అందించడం విశేషం.Đ

## సీమాంతర ఉగ్రవాదంతో దశాబ్దాలుగా పోరాడుతూనే ఉన్నాం: మోదీ

మొదటిపేజీ తరువాయి

అమెరికాలో 9/11 దాడులు జరిగి పాతికేళ్లు అయిన నేపథ్యంలో మృతులకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. ఉగ్రవాదం వల్ల ప్రపంచవ్యాప్తంగా లెక్కలేనన్ని మరణాలు చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీమాంతర ఉగ్రవాదంతో భారత్ దశాబ్దాలుగా పోరాడుతూనే ఉందన్నారు.

'ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం లెక్కలేనన్ని ప్రాణాలను బలిగొంది. సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ అనేక దశాబ్దాలుగా పోరాటం చేస్తోంది. ఉగ్రవాద ముప్పు అనేక రకాలుగా మారుతోంది. ఆ మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్తంగా జరుగుతోన్న అన్ని ప్రయత్నాలకు భారత్ నిరంతరం మద్దతిస్తోంది' అని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. 2014లో న్యూయార్క్‌లోని 9/11 మెమోరియల్ మ్యూజియాన్ని సందర్శించినప్పటి దృశ్యాలను కూడా ప్రధాని పంచుకున్నారు.

'ఇక మొదలెడదాం..': 9/11 హైజాకర్లకు ఎదురుతిరిగి.. 'వాషింగ్టన్'ను రక్షించి..!

'సెప్టెంబర్ 11. ఈ విషాదకరమైన రోజున.. అమెరికా సహా 90కి పైగా దేశాలకు చెందిన దాదాపు 3,000 మంది బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. ఈ దాడుల వల్ల ప్రభావితమైన వారందరికీ ఐక్యరాజ్యసమితి సంఘీభావంగా నిలుస్తోంది. బాధితులకు నివాళులర్పించమే కాకుండా.. ఉగ్రవాద రహిత భవిష్యత్తును నిర్మించడానికి మనందరం కృషి చేద్దాం'

## కొల్హాపూర్ వెళ్లినా 'మాధురి' బాధ్యత కొనసాగుతుంది: వంతారా

మొదటిపేజీ తరువాయి

మాధురి వంతారా వీడినా దాని సంక్షేమ బాధ్యతను విస్మరించబోమని స్పష్టంచేసింది. కొల్హాపూర్‌లోని నందనీ గ్రామంలోని జైనమఠంలో దాదాపు 33 ఏళ్ల పాటు సేవలందించిన 'మాధురి'ని 2025 జులై 30న కోర్టు ఆదేశాల మేరకు జామ్‌నగర్‌లోని వంతారాకు తరలించారు. అయితే, భాగస్వామ్యపక్షాల వాదనలు విన్న ఉన్నత స్థాయి కమిటీ.. మాధురిని తిరిగి కొల్హాపూర్‌కు తరలించేందుకు అనుమతించింది. ఊరేగింపులకు లేదా మరే ఇతర ప్రయోజనాలకు ఏనుగును ఉపయోగించకూడదని స్పష్టంచేసింది. దానికి నిరంతర సంరక్షణ అందించాలని సూచించింది. ప్రతి 15 రోజులకోసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను తాము గౌరవిస్తామని వంతారా ఓ ప్రకటనలో స్పష్టంచేసింది.వంతారా సంరక్షణ కేంద్రంలో నిరంతర వైద్య సంరక్షణ వల్ల మాధురి ఆరోగ్యం మెరుగైందని, దీర్ఘకాలిక సమస్యలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయని వంతారా ఈ సందర్భంగా పేర్కొంది. ఇప్పటికీ వైద్య పర్యవేక్షణ అవసరమని అభిప్రాయపడింది. మాధురి కొల్హాపూర్‌కు తిరిగి వెళ్లినంత మాత్రాన వంతారా బాధ్యత ముగిసిపోదని తెలిపింది. దాని ఆరోగ్యం మెరుగుపడే వరకు వంతారాకు చెందిన పశువైద్యులు ప్రతి 15 రోజులకు ఒకసారి కొల్హాపూర్‌కు వెళ్లి మాధురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అధికారులకు నివేదికలు సమర్పిస్తారని స్పష్టం చేసింది. కోర్టు లేదా అధికారులు ఆదేశిస్తే కొల్హాపూర్‌లో మాధురి కోసం సదుపాయాల మెరుగుకూ తోడ్పాటు అందిస్తామని వంతారా తెలిపింది. మాధురి ఎక్కడ ఉన్నా దాని శ్రేయస్సే ప్రాధాన్యమని పునరుద్ఘాటించింది.

## 22ఏ పొరపాటు కాదు..

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: దశాబ్దాల క్రితం లేఅవుట్లయిన భూములు నిషేధ జాబితాలోకి వెళ్లాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. భూ భారతి పేరిట భూహారతికి పాల్పడుతున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడారు.

"ఫోన్ చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని స్వయంగా కలిసినా ఫలితం లేదు. 22ఏ పొరపాటు కాదు.. దురుద్దేశంతో చేసిన దుర్మార్గం. కేసీఆర్ నాయకత్వంలో పోరాడి ప్రభుత్వం మెడలు వంచుతాం. తప్పు కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్‌పై నెపం నెడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి భూమే కేంద్రంగా పాలన చేస్తున్నారు. 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములపై కన్నేశారు.

హైడ్రాకు బడాబాబులు కనిపించరు.. పేదలపైనే వారి ప్రతాపం. పొంగులేటికి నైతిక బాధ్యత ఉంటే వెంటనే పదవికి రాజీనామా చేయాలి. 22ఏ నుంచి సీఎం ఇల్లు తొలగించినప్పుడు సామాన్యులవి ఎందుకు తీయడం లేదు?అధికారులు తప్పు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు?వెంటనే 22ఏ జాబితా నుంచి ప్రజల ఆస్తుల్ని తొలగించాలి. 30 శాతం కమీషన్ వ్యవహారంపై జ్యుడీషియల్ విచారణ చేయాలి. సీఎం రేవంత్‌రెడ్డికి తెలిసే అంతా జరిగింది. దీనిలో మొదటి ముద్దాయి రేవంత్, రెండో ముద్దాయి పొంగులేటి. నిషేధిత జాబితా నుంచి ప్రజల ఆస్తులు తొలగించే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని హరీశ్‌రావు అన్నారు

# శాత్రాజ్‌పల్లి ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఏంజల్ ఆల్ఫ్రెడ్

వేములవాడ / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏంజల్ ఆల్ఫ్రెడ్ గురువారం శాత్రాజ్‌పల్లి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఔషధ నిల్వలు, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు తీరును ఆమె పరిశీలించారు. ముఖ్యంగా తల్లీ–బిడ్డల ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, మధుమేహం, రక్తపోటు వంటి అసంక్రామ్య వ్యాధుల తనిఖీలు, నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. అనంతరం స్థానిక ఏఎన్ఎం, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బందితో సమావేశమై స్థానిక ఆరోగ్య అవసరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అని సమీక్షించారు.



రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని, వర్షాకాలం కావడంతో సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని, అత్యవసరమైతే తప్ప సెలవులు మంజూరు చేయబోమని స్పష్టం చేశారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, అతిసారం వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి శుక్రవారం డ్రై డేను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని, దోమల నివారణ చర్యలపై ఇంటింటికీ వెళ్లి ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మలేరియా, డెంగ్యూ నిర్ధారణ ఆర్‌డీటీ కిట్ల నిల్వలను సరిచూసుకోవాలని, కొరత ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించి, వల్నరబుల్ జనాభాకు క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించి, పాజిటివ్ వచ్చిన వారికి పూర్తి చికిత్స అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ రాజేందర్, సూపర్‌వైజర్లు రాజయ్య, గంగం రాజు, ఆరోగ్య కార్యకర్త శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిదాం... పర్యావరణాన్ని కాపాడుదాం: జిల్లా ఎస్పీ.

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి గణపతులను పూజించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్



ఈసందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ మట్టి గణపతులను పంపిణీ చేసి, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. గణేష్ మండపాల నిర్వహకులు పోలీస్ వారి సూచనలు సలహాలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సహకరించాలని, మండపాల నిర్వాహకులు తప్పకుండా పోలీస్ వారు సూచించిన గణేష్ పోర్టల్ లో మండపాల వివరాలు తప్పకుండా నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ ఆర్టీసీ దారి తప్పుతున్న 'ఆర్టీసీ బస్సు'.. నంది చౌరస్తా వద్దే ప్రయాణికుల దింపివేత

- కోరుట్ల బస్టాండ్‌కు వెళ్లని ఆర్టీసీ బస్సు: నడిరోడ్డుపైనే అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- అర కిలోమీటరు నడవాల్సిందేనా? ఆర్టీసీ సిబ్బంది తీరుపై ప్రయాణికుల ఆగ్రహం

వేములవాడ / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్

మర్రిమడ్ల వట్టిమల్ల నుంచి వేములవాడకు వచ్చే ఆర్టీసీ బస్సుల నిర్వహణ తీరుపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం బస్సు కోరుట్ల బస్టాండ్‌కు వెళ్లి, అక్కడ యూటర్న్ తీసుకుని తిప్పాపూర్ బస్టాండ్‌కు చేరుకోవాల్సి ఉంటుంది. కానీ కొందరు డ్రైవర్లు, కండక్టర్లు రెండో బైపాస్ వద్దనున్న నంది చౌరస్తాలోనే ప్రయాణికులను బలవంతంగా దింపేసి తిప్పాపూర్ వైపు వెళ్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్సు తిరుగు ప్రయాణంలో కోరుట్ల బస్టాండ్‌కు వెళ్తున్నప్పటికీ, రాకపోకల సమయంలో మాత్రం నంది చౌరస్తా వద్దనే దింపేస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బస్టాండ్‌కు వెళ్లాల్సిన వారు అర కిలోమీటరు మేర కాలినడకన వెళ్లాల్సి వస్తోంది. మూటముల్లెలు, చిన్న పిల్లలతో ప్రయాణించే వారికి ఇది భారంగా మారగా.. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు నడవలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి, మర్రిమడ్ల--వేములవాడ బస్సులు నిర్ణీత మార్గం



గుండా కోరుట్ల బస్టాండ్ లో యూటర్న్ తీసుకొని వెళ్లేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎగువ మానేరు నుండి నీటిని విడుదల చేయాలి:రమేష్

ప్రజా దివాస్: గంభీరావుపేట



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు నుంచి పంట పొలాలకు నీటిని విడుదల చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కోడి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నీటి పారుదల శాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. సుమారు 20 రోజులకు పైగా వర్షాలు తగ్గుముఖం పట్టాయని, పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధార్మిక శాల అధ్యక్షులు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, నాయకులు ఎల్లం, దేవ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పులియా నాయక్, నవీన్ పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలకు పరిశ్రమలే జీవనాధారం: ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- వేములవాడ ముంపు గ్రామాల్లో ఐటీ, పారిశ్రామిక కేంద్రాల ఏర్పాటుకు శాసనసభలో విజ్ఞప్తి
- గల్ఫ్ వలసలకు అడ్డుకట్ట వేయాలంటే స్థానిక ఉపాధి అవకాశాలు కల్పించాలి
- మహిళల కోసం అపారెల్ పార్కు తరహాలో ఆధునిక కుట్టు శిక్షణ కేంద్రాల ఏర్పాటు కోరిన విప్

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్

మిడ్ మానేరు డ్యామ్ ముంపు ప్రభావిత గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. పరిశ్రమలు, ఐటీ రంగాల అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ముంపు గ్రామాల్లో ఐటీ సంస్థలు, ఇతర పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మిడ్ మానేరు ప్రాజెక్టు కారణంగా సుమారు 12 గ్రామాలు ముంపునకు గురై ప్రజలు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతాలను గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సందర్శించి పరిస్థితులను పరిశీలించిన విషయాన్ని గుర్తు చేశారు. పరిశ్రమల స్థాపనకు తగిన స్థలం, నీటి వనరులు ఈ ప్రాంతంలో సమృద్ధిగా ఉన్నాయని సభ దృష్టికి తీసుకెళ్లారు.

**- గల్ఫ్ వలసల నివారణకు పరిశ్రమలే పరిష్కారం**

ఉపాధి కోసం వేలాది మంది యువకులు గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారని, స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటైతే ఈ వలసలను గణనీయంగా తగ్గించవచ్చని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

**- మహిళలకు స్వయం ఉపాధి దిశగా అడుగులు**

సిరిసిల్ల అపారెల్ పార్కు నమూనాలో ఆధునిక షెడ్లు ఏర్పాటు చేసి, ముంపు గ్రామాల



మహిళలు, యువతులకు కుట్టు శిక్షణ అందించే కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. షర్టులు, ప్యాంట్లు, కుర్తాలు వంటి వస్త్రాల తయారీలో శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని వివరించారు. ముంపు గ్రామాల పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగిన పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని వేములవాడ ముంపు ప్రాంతాలకు పరిశ్రమలు, ఐటీ కేంద్రాలు కేటాయించాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రతపై కేరళ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థుల అవగాహన ర్యాలీ: రుద్రంగి ఎస్ఐ మోతిరామ్

రుద్రంగి మండలం / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్



రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఇందిరా చౌక్ వద్ద ప్లకార్డులు చేతబూని చిన్నారులు వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ మోతిరామ్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాల బస్సులు, వాహనాలు ఎక్కేటప్పుడు సురక్షితమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనదారుడు క్షేమంగా ఉంటేనే అతని కుటుంబం సంతోషంగా ఉంటుందని అన్నారు. ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో వెళ్లేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, బంధువులకు వివరించి చెప్పాలని కోరారు. అత్యవసర సమయాల్లో 112 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. చిన్నారుల అభ్యర్థన మేరకు వాహనదారులంతా రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లతిక, స్కూల్ ఇంచార్జ్ నరిగే విజయ్, హెడ్ కానిస్టేబుల్ జగదీశ్వర్, హోమ్ గార్డ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి: సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు A.T. యాదవ్

- శభాష్ పల్లిలో రేషన్ కార్డుల పంపిణీ
- పేద ప్రజల ఆహార భద్రతే లక్ష్యం: ఎ.టి. యాదవ్

వేములవాడ / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్

వేములవాడ అర్బన్ మండలం శభాష్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, శభాష్ పల్లి సర్పంచ్ ఎ.టి. యాదవ్ లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ఈ



సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామాల్లోని పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించేందుకు రేషన్ కార్డుల పంపిణీ ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. అర్హత ఉండి ఇంకా కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, రేషన్ డీలర్, గ్రామ ముఖ్య నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి.

**- పీస్ కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించిన సిరిసిల్ల పట్టణ పోలీసులు.**



రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీస్ కమిటీ సభ్యులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు.గణేష్ విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు, నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన నియమలపై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు.గణేష్ మండపాల నిర్వాహకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, పోలీసుల సూచనలు పాటిస్తూ ఉత్సవాలను సజావుగా నిర్వహించేలా పీస్ కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం



ముస్తాబాద్/ సెప్టెంబర్ 11 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు మండల విద్యాధికారి రవీందర్ మండల రెవెన్యూ అధికారి ఫారుక్, మండల అభివృద్ధి అధికారి లచ్చాలు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం చేయడం జరిగింది ఉత్తమ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇట్టి అవార్డు తీసుకోవడంతో మాకు మరింత బాధ్యతలు పెరిగాయని విద్యా వ్యవస్థను మంచి ఫలితాలతో మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబటి రవీందర్ ఎంపీడీవో లచ్చలు ఎమ్మార్వో ఫరూఖ్ కాంప్లెక్స్ హెచ్ఎంలు నిమ్మ రాజిరెడ్డి రాజేశ్వరి భూపతి ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంజ గౌడ్, బాలకిషన్, ఎల్లారెడ్డి ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు

# ఏకరూప దుస్తులు మరియు విద్యార్థి నాయకులకు బాడ్జిల పంపిణీ

వీర్నపల్లి సెప్టెంబర్ 11 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ వీర్నపల్లి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేయడంతో పాటు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో హౌస్ వారీగా ఎంపికైన కెప్టెన్, వైస్ కెప్టెన్, మెంబర్లకు ప్రత్యేక బ్యాడ్జీలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లారపు సర్పంచ్ జ్యోత్స్న అరుణ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకరూప దుస్తుల ద్వారా పాఠశాలలో సమానత్వం, క్రమశిక్షణ, ఐక్యత భావనలు పెంపొందుతాయని తెలిపారు. హౌస్ వ్యవస్థ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వం, బాధ్యత, టీం వర్క్, పోటీతత్వం వంటి లక్షణాలు అభివృద్ధి చేయడానికి అవకాశం కలుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు ణ.రజిత పేర్కొన్నారు.విద్యార్థులకు హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్, 100% అటెండెన్స్ బ్యాడ్జీలను అందించిన ఏఎంసీ డైరెక్టర్లు చంద్రమౌళి, మంజుల-కాంతయ్య స్కూల్ డెవలప్మెంట్ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, ఏ ఏ పీ సి చైర్మన్ స్వర్ణలత, ఏఎంసీ డైరెక్టర్లు చంద్రమౌళి, మంజుల-కాంతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి రజిత, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ వైస్ చైర్మన్లు సతీష్, మేఘన, సభ్యులు ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

# అర్బన్ మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాసమస్యల వెల్లువ

**- చంద్రగిరి నుంచి సంకెపల్లి వరకు రోడ్లు, విద్యుత్, కాలువలు, పాఠశాల సదుపాయాలపై సర్పంచుల గళం**

వేములవాడ / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్

వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ప్రజా సమస్యలపై చర్చల వేదికగా మారింది. జిల్లా ఆడిటింగ్ అధికారి, సమావేశ ప్రత్యేక అధికారి డి. శ్రీనివాస్ అధ్యక్షతన, ఎంపీడీవో బింగి కీర్తన సమక్షంలో జరిగిన సమావేశంలో పలు గ్రామాల సర్పంచులు తమ గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు అత్యవసరమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఆయమ్మ ఖాళీగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. చెరువుకు కాలువ లేక సాగునీటి సమస్య తలెత్తుతోందని, మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను సక్రమంగా పునర్నిర్మించాలని కోరారు. గ్రామానికి హెల్త్ సబ్ సెంటర్ మంజూరు చేసి, అంబులెన్స్ రాకపోకలకు అనువుగా రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.సంకెపల్లి సర్పంచ్ రెడ్డివేణి పరశురాం మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. నిధుల పంపిణీలో ప్రతిపక్ష బీఆర్ఎస్ సర్పంచులకు వివక్ష జరుగుతోందని ఆరోపించారు.చింతల్‌తాన సర్పంచ్ గోట్ల కుమార్ మాట్లాడుతూ గ్రామ పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచులు లేవనెత్తిన సమస్యలపై స్పందించిన ప్రత్యేక అధికారి డి.



శ్రీనివాస్, ఎంపీడీవో బింగి కీర్తన సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి, వచ్చే సమావేశం నాటికి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు.

**- మద్యం సేవించి పట్టుబడిన 182 మంది మందు బాబులకు జరిమానాలు.**

**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**

వేములవాడ / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకే నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ 182 మంది బాబులను ఈరోజు లోక్ అదాలత్ లో భాగంగా వేములవాడ కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ మేఘన జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు.

విధించిన జరిమానాల వివరాలు.

1.52 మందికి ఒక్కొక్కరికి 4000,రూ.



జరిమాన. 2. 26 మందికి ఒక్కొక్కరికి 5000 రూ. జరిమానా 3.45 మందికి ఒక్కొక్కరికి 3000 జరిమానా.

4. 59 మందికి ఒక్కొక్కరికి 2,000/- రూపాయల జరిమాన. ఈసందర్భంగా మద్యం సేవించి పట్టుబడిన వారికి ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ దిలీప్ తో కలసి మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు.మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు: బీఆర్ఎస్వీ నాయకుడు కంచర్ల రవి గౌడ్

**- సిరిసిల్ల తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం**

రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 11 ప్రజాదివాస్

సిరిసిల్ల: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన సిరిసిల్ల తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా తెలంగాణ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నాయకుడని పేర్కొన్నారు. కేసీఆర్ చారిత్రక పాత్రను ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు.కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకుల దిగజారుడు రాజకీయ సంస్కారానికి నిదర్శనమని మండిపడ్డారు. కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆయనను అవమానిస్తే కాంగ్రెస్ నాయకుల రాజకీయ పునాదులే కదిలిపోతాయని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మట్టి శ్రీనివాస్, ఆరెల్లి వినయ్, బల్యాల ప్రవీణ్, సదుల శేఖర్, కోడం వెంకటేశం, చెట్టిపెల్లి హరీశ్, బల్యాల గౌతం, మహేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్



వేములవాడ / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్

వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (ఖూాణూా) ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం వేములవాడలో ఆలయ విస్తరణ, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి ఆలయం వరకు 80 ఫీట్ల రోడ్డు విస్తరణ, మురికి నీటి కాలువ, విద్యుత్ టవర్ల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు.అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో (×ణూజ) వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆలయ పనుల్లో జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, మరింత మంది కూలీలను పెంచి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. బద్ది పోచమ్మ ఆలయ పనులను ప్రణాళిక ప్రకారం గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ కేవస్బీ కుమారి, ఆర్ అండ్ బీ ఎస్ఈ భీమ్లా నాయక్, డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్‌జిల్లా ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్స్ చోరీ ముఠా అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు..

**– కామారెడ్డి జిల్లాలో 29, మెదక్ జిల్లాలో 23 గా గుర్తింపు**

ప్రజాదివాస్

23 ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ కాయిల్స్ చోరీకి పాల్పడిన అంతర్‌జిల్లా ముఠా అరెస్ట్.మొత్తం 52 ట్రాన్స్‌ఫార్మర్ చోరీలు, ఒక హత్యాయత్నం, రాత్రిపూట ఇంటి దొంగతనం కేసుల్లో నిందితుల ప్రమేయం గుర్తింపు. సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు. 30 కిలోల కాపర్ వైర్, చోరీలకు ఉపయోగించిన వాహనం, వివిధ పరికరాలు స్వాధీనం.కేసును ఛేదించిన పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు.ఫిర్యాదుదారుడు అసిస్టెంట్ ఇంజనీర్ జాదవ్ బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గత ఐదు నెలలుగా భిక్కనూర్ మండల పరిధిలోని బస్వాపూర్, భిక్కనూర్, గుర్జకుంట, రామేశ్వరపల్లి, జంగంపల్లి, ర్యాగట్లపల్లి గ్రామాల శివార్లలో, అలాగే రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల శివార్లలో ఉన్న మొత్తం 29 ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ కాయిల్స్ చోరీకి గురైనట్లు ఫిర్యాదులు అందాయి. దీంతో భిక్కనూర్, రాజంపేట పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదేవిధంగా, రామేశ్వరపల్లి గ్రామ అసిస్టెంట్ లైన్‌మెన్ ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, 09.09.2026న రామేశ్వరపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను చోరీ చేసేందుకు ప్రయత్నిస్తుండగా, వారిని అడ్డుకున్న లైన్‌మెన్ ప్రభాకర్‌పై హత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో భిక్కనూర్ సీఐ జె. నరేష్, సీసీఎస్ సీఐ బి. సంతోష్ కుమార్, భిక్కనూర్ ఎస్ఐ ఎస్. అనిల్, సీసీఎస్ ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారాన్ని విశ్లేషించిన పోలీసులు ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్స్ చోరీలకు పాల్పడుతున్న అనుమానితులను గుర్తించారు. 11.09.2026న భిక్కనూర్ మండల పరిధిలో మరోసారి ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్స్ చోరీ చేసేందుకు నిందితులు కదులుతున్నట్లు గుర్తించిన పోలీసులు, పరివార్ హోటల్ సమీపంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని తదుపరి దర్యాప్తు చేపట్టారు.అన్నదమ్ములే నిందితులు.. దొంగతనాలే వృత్తిగా విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నలుగురు నిందితులు సొంత అన్నదమ్ములేనని పోలీసులు గుర్తించారు. నలుగురూ కలిసి ముఠాగా ఏర్పడి, జల్సాలకు మరియు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి, సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది.నిందితులు పగటి వేళల్లో రెక్కీ నిర్వహించి, రాత్రి సమయంలో లక్ష్యంగా చేసుకున్న ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పరికరాలను చోరీ చేసేవారు. చోరీ చేసిన కాపర్ తదితర సామగ్రిని విక్రయించి వచ్చిన డబ్బును జల్సాలకు వినియోగించేవారని పోలీసులు తెలిపారు. జైలు నుంచి వచ్చినా మారని పద్ధతి విచారణలో నిందితులు గతంలో కూడా పలు దొంగతనం, రాబరీ కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లినట్లు వెల్లడైంది. జైలు నుంచి విడుదలైన అనంతరం కూడా తమ పద్ధతిని మార్చుకోకుండా తిరిగి దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

నిందితుల వివరాలు

1. బల్బీర్ సింగ్ చతుర్ సింగ్ టాక్,తండ్రి: చతుర్ సింగ్ టాక్ – నార్సింగ్, తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాబరీ కేసు. 2. రూప్ సింగ్ చతుర్ సింగ్ టాక్,తండ్రి: చతుర్ సింగ్ టాక్ – బాన్సువాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట ఇంటి దొంగతనానికి



సంబంధించిన రెండు కేసులు, మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాబరీ కేసు. 3. లకన్ చతుర్ సింగ్ టాక్, తండ్రి: చతుర్ సింగ్ టాక్. 4. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. పై నలుగురు నిందితులపై దర్యాప్తులో 52 ట్రాన్స్‌ఫార్మర్ చోరీలు, ఒక హత్యాయత్నం, ఒక రాత్రిపూట ఇంటి దొంగతనం నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. పరారీలో ఉన్న నిందితుడిని త్వరలోనే పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను కోర్టు ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నారు.స్వాధీనం చేసుకున్న వాహనాలు, వస్తువులు యమహా ఎఫ్ జెడ్ వాహనం మొబైల్ ఫోన్ 01ఆక్సర్ బ్లేడ్లు 09కటింగ్ ప్లేయర్ 01 కట్టర్ 01 పానాలు 09 రింగ్ పానాలు 10 రాడ్లు 03 కాపర్ వైర్ 30 కిలోలు ఈ కేసును అత్యంత చాకచక్యంగా ఛేదించిన కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, భిక్కనూర్ సీఐ జె. నరేష్, సీసీఎస్ సీఐ బి. సంతోష్ కుమార్, భిక్కనూర్ ఎస్ఐ ఎస్. అనిల్, సీసీఎస్ ఎస్ఐ మహేష్, భిక్కనూర్ ఏఎస్ఐ వెంకట్రావు, ఏఎస్ఐ గంగారెడ్డి, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, భిక్కనూర్ కానిస్టేబుళ్లు బాలకృష్ణ, శ్రీకాంత్, కిషన్, గణేష్, రమేష్, శేఖర్, సీసీఎస్ కానిస్టేబుళ్లు లక్ష్మీకాంత్, చేతన్, స్వామి, రాజేందర్, మైసయ్య, మహేందర్లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు.

# అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని రైతులు

**– ఎమ్మార్వో ఎస్ఐ కి ఫిర్యాదు**





ముస్తాబాద్/ సెప్టెంబర్ 11 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలోని రైతులు గ్రామంలో జరుగుతున్నటువంటి అక్రమ ఇసుక రవాలను అరికట్టాలని ముస్తాబాద్ ఎస్సై జ్యోతి మరియు మండలా రెవిన్యూ అధికారి ఫారుక్ కు వినతిపత్రం అందజేశారు ఈ సమస్యపై స్పందించిన ఇరువురు అధికారులు అక్రమ ఇసుక రవాణాపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రైతులు ఓ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మంద మండారెడ్డి లక్కిరెడ్డి మాధవరెడ్డి గుడి కందుల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు

# శామీర్‌పేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం.. వేములవాడ యువకులకు తీవ్ర గాయాలు

వేములవాడ / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్



వేములవాడ పట్టణానికి చెందిన నలుగురు యువకులు ప్రయాణిస్తున్న వాహనం హైదరాబాద్‌లోని శామీర్‌పేట్ సమీపంలో శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదానికి గురైంది. వేములవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో వేములవాడకు చెందిన చందు, రాకేష్, గౌతమ్, కళ్యాణ్ అనే యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. గాయపడిన యువకుల ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బీసీల జనగణనలో ప్రతి కులానికి యూనిక్ కోడ్ కేటాయించాలి..

**– బీసీల ధర్మ పోరాట దీక్షలో నాయకుల డిమాండ్**

ప్రజాదివాస్

కులగణనలో ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ కోడ్ కేటాయించి, శాస్త్రీయ పద్ధతిలో జనగణన చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాప శివరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంబాల లక్ష్మణ్ యాదవ్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల మహాత్మా జ్యోతిబా పూలే ప్రాంగణంలో బీసీల ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి కులాన్ని నమోదు చేసేలా పారదర్శక విధానంలో కులగణన నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో జనగణన చేపట్టకపోతే ప్రజాధనం వృథా అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో ఓబీసీ కుటుంబాలను సమగ్రంగా లెక్కించకుండా, ప్రత్యేక బీసీ కాలమ్ లేకుండానే ప్రక్రియ కొనసాగుతోందని ఆరోపించారు. కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి బీసీల జనాభాకు అనుగుణంగా హక్కులు, అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.బీసీల కులగణనను తప్పుదారి పట్టించేందుకు కొందరు రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమాలు చేపడుతున్నారని నాయకులు విమర్శించారు. రిజర్వేషన్లను వ్యతిరేకించే వారు ముందుగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై తమ వైఖరిని స్పష్టం చేయాలని అన్నారు. సామాజిక రిజర్వేషన్లపై చర్చకు ముందు దేశ సంపద, సహజ వనరుల పంపిణీలో సామాజిక న్యాయం, సమానత్వం సాధించాలని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జనగణనలో కులగణనను చేర్చి, ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.దీక్షకు సంఘీభావంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ హాజరై మద్దతు తెలిపారు. అనంతరం



నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, కో-ఆప్షన్ సభ్యుడు కుంబాల రవి, పలువురు కౌన్సిలర్లు దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, సాప శివరాములు, కుంబాల లక్ష్మణ్ యాదవ్, బాజ లలిత, క్యాతం సిద్ధరాములు, గణేష్ నాయక్, తాహెర్, కొత్తపల్లి మల్లన్న, ఒడ్డె ఎల్లయ్య, చాకలి రాజయ్య, వెంకట స్వామి, విఠల్, రమేష్, ప్రవీణ్, హజీజ్, కాంగ్రెస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రులకు ముస్తాబవుతున్న భీమేశ్వర స్వామి ఆలయం

వేములవాడ / సెప్టెంబర్ 11 ప్రజాదివాస్



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉత్సవాల నేపథ్యంలో భీమన్న ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాల కాంతులు, ప్రత్యేక తోరణాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతుండటంతో అధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దర్శన క్యూలైన్లు, తాగునీరు తదితర మౌలిక వసతుల పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఉత్సవాల రోజుల్లో స్వామివారికి శాస్త్రోక్తంగా నిర్వహించే విశేష పూజలకు ఆలయాన్ని సిద్ధం చేస్తున్నట్లు ఆలయ పీఆర్వో పెరిక శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని కృపాకటాక్షాలు పొందాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలపై షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ..

ప్రజాదివాస్




దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలలు, వాటిలో కల్పించిన సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ చేపట్టారు. పాపన్నపేట మండలం కుర్తివాడ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఈ చిత్రీకరణ నిర్వహించారు.అంజాగౌడ్ రచన, దర్శకత్వంలో రూపొందుతున్న ఈ షార్ట్ ఫిల్మ్‌కు కెమెరామెన్‌గా ప్రదీప్, ఎడిటర్‌గా నరేష్ వ్యవహరిస్తున్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలల లక్ష్యాలు, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేలా చిత్రీకరణ సాగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు జనార్దన్, మల్లేష్, శ్రీనివాస్, బాలరాజు, రాగిణి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఆదివాసీ పార్టీలోకి ఉమ్మల దుర్గారెడ్డి



ప్రజాదివాస్

భారత్ ఆదివాసీ పార్టీలోకి భద్రాది కొత్త గూడెం జిల్లా ఉప సర్పంచ్ ల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,పివిటిజి సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,కొండరెడ్ల సంఘం జిల్లా నాయకుడు, రెడ్డిగూడెం ఉప సర్పంచ్ ఉమ్మల దుర్గారెడ్డి జాయిన్ అయ్యారు. మధ్యప్రదేశ్ రత్లాంలో భారత్ ఆదివాసీ పార్టీ తృతీయ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశం లో భారత్ ఆదివాసీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆధ్వర్యంలో భారత్ ఆదివాసీ పార్టీ జాతీయ సలహాదారుడు సచిన్ గమేడ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ధ్యాన్ వీర్ దామోర్, ఝార్ఖాండ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్ సాహీ ముండా తదితరులు ఉమ్మల దుర్గారెడ్డి కి భారత్ ఆదివాసీపార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా దుర్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారత్ ఆదివాసీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ ఆంధ్రప్రదేశ్ పార్టీ రాష్ట్ర కోశాధికారి మర్రిచెట్టు పోతురాజు,ఏలూరు జిల్లా అధ్యక్షుడు తెల్లం రవి ప్రసాద్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరియం కన్నపరాజు, మడకం వెంకటేష్, మిగతా రాష్ట్రాల ఆదివాసీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడిగా సయ్యద్ ఆసిఫ్ నియామకం

ప్రజాదివాస్



ఖమ్మం, సెప్టెంబర్ 11, 2026:ఖమ్మం జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడిగా సయ్యద్ ఆసిఫ్ నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు వినోద్ జాఖర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, తెలంగాణ రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు యాదవల్లి వెంకట స్వామి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రితీష్ రావులకు సయ్యద్ ఆసిఫ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సయ్యద్ ఆసిఫ్ మాట్లాడుతూ... "నాపై ఉంచిన నమ్మకాన్ని ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరియు ఎన్.ఎస్.యు.ఐ బలోపేతం కోసం పూర్తి అంకితభావంతో పనిచేస్తాను. మీరు నాకు అప్పగించిన ఈ గొప్ప బాధ్యతను నిజాయితీగా, సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతాను" అని పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన పెద్దలందరికీ ఆయన మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి..

ప్రజాదివాస్



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఏఓకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ.. దేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోయిందన్నారు. మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన సైనిక చర్య ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన నుంచి తెలంగాణకు విమోచనం కలిగిందని తెలిపారు.నాటి నిజాం, రజాకార్ల ఆకృత్యాల వల్ల ఎంతోమంది ప్రజలు ధన, మాన, ప్రాణ నష్టాలను చవిచూశారని అన్నారు. ఆ చారిత్రక ఘటనలు, నాటి గాయపు గుర్తులు నేటి తరానికి తెలియజేసేలా ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన చరిత్రను ప్రజలకు తెలియకుండా చేస్తున్నాయని నీలం చిన్న రాజులు విమర్శించారు. తెలంగాణ విమోచన దినోత్సవానికి అధికారిక గుర్తింపు కల్పించి ఘనంగా నిర్వహించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఫేజ్-2 అర్హుల ప్రతిపాదనలు బుధవారం లోపు..

-అర్హుల ఎంపికలో సమగ్ర క్షేత్ర పరిశీలన చేపట్టాలి

-పక్షపాతానికి తావులేకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

ప్రజాదివాస్

ఇందిరమ్మ ఇళ్ల పథకం ఫేజ్–2 కింద అర్హులైన లబ్ధిదారుల మంజూరు ప్రతిపాదనలను బుధవారం లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో తాడ్వాయి, జుక్కల్, బిచ్కుంద, బాన్సువాడ, పిట్లం, పెద్దకొడప్గల్, నిజాంసాగర్, డోంగ్లీ మండలాలతో పాటు బిచ్కుంద, బాన్సువాడ మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫేజ్–2 లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అర్హుల ఎంపికలో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హతలను నిర్ధారించిన అనంతరం మాత్రమే మంజూరు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.నిర్దేశించిన గడువులోపు ప్రతిపాదనలు సమర్పించడంలో ఎలాంటి జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. గడువులోపు ప్రతిపాదనలు సమర్పించని



సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాల వినియోగం ప్రోత్సహించాలి..

-మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

ప్రజాదివాస్

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం కాలుష్య నియంత్రణపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మట్టి గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి కలిగే నష్టాన్ని గణనీయంగా



తగ్గించవచ్చని తెలిపారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల పర్యావరణహితమైన మట్టి విగ్రహాలనే వినియోగించాలని ప్రజలకు సూచించారు.వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. మట్టి గణపతి విగ్రహాల వినియోగం, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, సహాయ సంక్షేమ అధికారి చక్రధర్‌తో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పలు పాఠశాలల్లో హెచ్పివి టీకా పై అవగాహన

- బాలికల ఆరోగ్యంపై అభిమానుల చైతన్య కార్యక్రమం
- దమ్మపేట మండలంలోని పలు పాఠశాలల్లో హెచ్‌పీవీ టీకాపై అవగాహన

ప్రజాదివాస్

బాలికల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు అవగాహన ఎంతో అవసరమనే సందేశంతో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ దమ్మపేట, అశ్వారావుపేట ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని పలు పాఠశాలల్లో హెచ్‌పీవీ టీకాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దమ్మపేట సెంటి మేరీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, బోటనీ బాలాజీ ఒమెగా స్కూల్, మందలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పట్వారిగూడెం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ, హెచ్‌పీవీ టీకా అవసరం, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా దాది చంటి మాట్లాడుతూ బాలికలకు చిన్న వయసులోనే ఆరోగ్యంపై సరైన అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అనేక అనారోగ్య సమస్యలను ముందుగానే నివారించవచ్చన్నారు. హెచ్‌పీవీ టీకాపై సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న అపోహలను నమ్మకుండా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించాలని కోరారు. అర్హులైన బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరో అబిమాని అల్లు శ్రీ మాట్లాడుతూ బాలికల ఆరోగ్య భద్రత కోసం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాల ద్వారా టీకాపై సరైన సమాచారం ప్రతి కుటుంబానికి చేరాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్య, ఉద్యోగం, జీవిత లక్ష్యాల వైపు ధైర్యంగా ముందుకు సాగగలరని పేర్కొన్నారు. మరో అబిమాని నల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ ఆరోగ్యంపై అవగాహన అనేది ప్రతి విద్యార్థి జీవితంలో ముఖ్యమైన భాగమన్నారు. విద్యార్థినులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ఏదైనా సందేహం ఉంటే



తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులను సంప్రదించాలని సూచించారు. సమాజంలో ఆరోగ్య చైతన్యం పెంచేందుకు యువత కూడా తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని అన్నారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమాల్లో ఎంఎం కార్తీక్, దానపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సహకరించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
17

# నీటిని పొదుపుగా వినియోగించాలి..

- మండల స్పెషల్ ఆఫీసర్ దేవకుమార్

ప్రజాదివాస్



ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న మూడు నెలల్లో తాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని మండల స్పెషల్ ఆఫీసర్ దేవకుమార్ సూచించారు. శుక్రవారం నిజాంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవకుమార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద రైతులు ఫామ్ పాండ్లను ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యతను పెంచుకుని పంటల అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని తెలిపారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరు, చేపడుతున్న కార్యక్రమాలను సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, ఉన్నతాధికారులకు వివరించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యల కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచులు స్పెషల్ ఆఫీసర్, విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వెటర్నరీ, మిషన్ భగీరథ, ఉపాధి హామీ, మహిళా శిశు సంక్షేమ, ఆర్టీసీ, అటవీ, ఎక్సైజ్, పీహెచ్‌సీ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు సమావేశానికి హాజరై సర్పంచులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రజినీకాంత్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వినతిపత్రం

ప్రజాదివాస్

దంతాలపల్లి మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు గుండగాని భరత్ కుమార్ గౌడ్ నాయకత్వంలో బీజేపీ నాయకులు దంతాలపల్లి మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ప్రజల పోరాటం, త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాధాన్యతను నాయకులు వివరించారు. తెలంగాణ సమాజం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా



స్మరించుకున్నారు. మండల అధ్యక్షులు గుండగాని భరత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ విమోచన చరిత్రను నేటి యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందని, తెలంగాణ కోసం పోరాడిన వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులను కలిసి వినతిపత్రాలు అందిస్తూ ప్రజల తరపున బీజేపీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ గౌడ్, భీష్మచారి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఉప్పలయ్య గౌడ్, యువమోర్చా మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఉమేష్, బూత్ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.

# చారిత్రాత్మక భూ పోరాటం చేసిన వీరనారి ఐలమ్మ అందరికీ ఆదర్శం

ప్రజాదివాస్

వాంకిడి, సెప్టెంబర్ 10: చారిత్రాత్మక భూ పోరాటం చేసిన వీరనారి చిట్యాల ఐలమ్మ తెలంగాణ రైతాంగానికి హక్కుల కోసం పోరాడే మార్గాన్ని చూపిన ధీరవనిత అని భారతీయ బౌద్ధ సభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్ అన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో గురువారం చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ.. నిజాం నవాబుల కాలంలో సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ అగ్రగామిగా నిలిచారని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఐలమ్మ ధైర్యసాహసాలు తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ జిల్లా అధ్యక్షులు దుర్గం శ్యామ్‌రావు, సమాజ అధ్యక్షులు రాజేశ్వర్, బౌద్ధ ఉపాసకులు, వర్షవాస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుర్గం దీపక్, అరుణ్ మహుల్కర్, నాగ్‌సేన్ ఉప్రే, రమేష్ డోంగ్రే, మారుతి జాడే, సురేష్ కొబ్రగడే, ప్రకాష్ ఉప్రే, భీమ్‌రావు, బిక్షపతి,



నూతన్, సంతోష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు శుభవార్త.. నిధులపై వెసులుబాటు!

**- గ్రామాల ఖాతాల్లోకే ఆదాయం.. అభివృద్ధికి మరింత ఊతం**

**- ప్రభుత్వ నిర్ణయంపై గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ హర్షం**

ప్రజాదివాస్

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం శుభవార్త అందించిందని గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ తెలిపారు. పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ఇకపై ట్రెజరీలో జమ చేయకుండా నేరుగా వాటి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ పంచాయతీరాజ్ చట్టం-2018



సవరణ బిల్లును అసెంబ్లీ ఆమోదించడం అభినందనీయమన్నారు. ఇప్పటివరకు పంచాయతీల ఆదాయాన్ని ట్రెజరీలో జమ చేసిన అనంతరం అవసరాలకు నిధులు డ్రా చేసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. తాజా నిర్ణయంతో గ్రామసభ తీర్మానం మేరకు నిధులను వినియోగించుకునే అవకాశం ఏర్పడటం వల్ల స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. పంచాయతీలకు వచ్చే ప్రతి రూపాయి గ్రామాల అభివృద్ధికే ఉపయోగపడేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని శేఖర్‌రావు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ఇది మరింత ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు.

# భారీ గణేష్ విగ్రహాల రాకపై ప్రత్యేక నిఘా

**- కమ్మర్‌పల్లి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**

ప్రజాదివాస్

వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో భారీ గణేష్ విగ్రహాలు నిజామాబాద్ వైపు తరలివచ్చే క్రమంలో భద్రతా చర్యల్లో భాగంగా కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ గుడి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., తనిఖీ చేశారు. కోరుట్ల వైపు నుంచి నిజామాబాద్ వైపు తరలిస్తున్న భారీ గణేష్ విగ్రహాలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించడం , వాహనాల రాకపోకలను పర్యవేక్షించడం , విగ్రహాల పరిమాణం , తరలింపు మార్గం , నిర్వాహకుల వివరాలు తదితర అంశాలను నమోదు చేయడం కోసం ఈ ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి భారీ గణేష్ విగ్రహానికి సంబంధించిన వివరాలను పద్ధతిగా నమోదు చేయడంతో పాటు , విగ్రహాల తరలింపు సమయంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా , ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే భారీ విగ్రహాలను తరలించే వాహనాల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా , వాహనాలకు అవసరమైన పత్రాలు ఉన్నాయా , డ్రైవర్లు నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశాలను కూడా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. వినాయక చవితి ఉత్సవాలను





ప్రశాంతమైన , సురక్షితమైన వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని గణేష్ ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించి ట్రాఫిక్ మరియు ప్రజా భద్రతకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య కోరారు.

# క్షత్రియ పేదలకు పెన్షన్లు పంపిణీ

ప్రజాదివాస్

ఆర్మూర్ ఎస్ఎస్ కె సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది) క్షత్రియ పేదలకు పెన్షన్లు ఇవ్వడం జరిగింది. పేదరికం గా ఉన్న మహిళలకు వృద్ధులకు పెన్షన్లు అందజేశారు ఇందులో ఎస్ ఎస్ కే సమాజ్ అధ్యక్షుడు గటడి ఆనంద్ సీనియర్ (న్యాయవాది) మరియు



కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వేను సకాలంలో పూర్తి చేయాలి..

ప్రజాదివాస్

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో సాగవుతున్న వివిధ పంటల పరిస్థితిపై జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులతో



సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పంటల సాగు పరిస్థితి, రైతులకు ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న డిజిటల్ క్రాప్ సర్వేపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. డిజిటల్ క్రాప్ సర్వేను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వేలో నమోదైన పంట వివరాల ఆధారంగా రైతులకు సెల్‌ఫోన్ ద్వారా సందేశాలు అందుతున్నాయని తెలిపారు. రైతులు తమకు వచ్చిన సందేశాల్లోని పంట వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. పంట నమోదు వివరాల్లో ఏవైనా తప్పులు, మార్పులు లేదా చేర్పులు ఉన్నట్లయితే, సందేశం అందిన 72 గంటల్లోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను సంప్రదించి వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు పరిస్థితిపై కూడా సమీక్ష నిర్వహించి, సాగు విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, డివిజన్ స్థాయి అధికారులు, డీసీఎస్‌ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి భూమి పూజ..

ప్రజాదివాస్



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో కేటాయించిన స్థలంలో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయం నిర్మాణానికి ఈ నెల 13న భూమి పూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు భూమి పూజతో పాటు శ్రీనివాస కళ్యాణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. కామారెడ్డి జిల్లా నుంచి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కైలాస్ శ్రీనివాస్ గుప్తా పత్రికా ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో మహాసభ రీజినల్ చైర్మన్ శెనిశెట్టి గౌరీశంకర్, పట్టణ అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ గుప్తా, పొలిటికల్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైలాస్ రాజేశ్వర్, అతిమాముల రమేష్ గుప్తా, వీఎస్ లక్ష్మీరాజం, కస్తూరి నరహరి, కొండూరి కృష్ణమూర్తి, కొండ భైరయ్య, పెన్సిల్ వార్ శ్రీకాంత్, వీఎస్ భాస్కర్, ఆమెటి రమేష్, కూర శ్రీనివాస్, ముత్యపు సిద్ధారాములు, మొగిలిపల్లి రమేష్, గంప ప్రసాద్, లింగంపేట ఆర్యవైశ్య మండల అధ్యక్షులు బ్రహ్మనపల్లి సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ నూతన మున్సిపాలిటీ భవనానికి 7.5 కోట్లు మంజూరు

**- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**

ప్రజాదివాస్

ఆర్మూర్ నూతన మున్సిపాలిటీ భవనానికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పలుమార్లు విన్నవించడంతో మరియు ఇటీవల రెండు రోజుల





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Municipal Administration Department - Armoor Municipality - Construction of New Office Building for Municipal Office, Armoor - Administrative Sanction for an amount of Rs.7.50 Crore - Accorded - Orders - Issued.

MUNICIPAL ADMINISTRATION (Budget) DEPARTMENT

G.O.Rt. No.876 Dated:11-09-2026.

Read :

From the C&DMA, Hyd., Lr.No.1009094/2026/B2, dt.18.8.2026.

&&&&

ORDER:

In the circumstances reported by the Commissioner & Director of Municipal Administration, Hyderabad, vide reference read above and after careful examination of the matter, Government hereby accord administrative sanction for construction of New Office Building for Armoor Municipality, Nizamabad District with an estimated cost of Rs.7.50 Crore (Rupees Seven Crore Fifty only)

2. The amount sanctioned in para (1) above, shall be met from the Head of Account 2217-80-191- 25-97-310-312 ("NAGARABHIVRUDHI").

3. The Commissioner & Director of Municipal Administration and Municipal Commissioner, Armoor Municipality, shall take further necessary action in the matter, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr. T.K.SREEDEVI
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner & Director of Municipal Administration, Hyderabad.
The Collector & District Magistrate, Nizamabad District.
Copy to:
The ENC-Public Health & Municipal Engineering Department.
The Municipal Commissioner, Armoor Municipality,
Sc/Sf.

//FORWARDED :: BY :: ORDER//

SECTION OFFICER

క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతిపత్రం మరియు విన్నవించడంతో సీఎం హామీ ఇచ్చిన రెండు రోజుల్లో మంజూరు చేయడం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ 7.5 కోట్లు నూతన మున్సిపాలిటీ భవనానికి మంజూరు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్మూర్ పట్టణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు.

# ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్..



ప్రజాదివాస్

ముదిరాజ్ కులాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మారుస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని మూడేళ్లు గడిచినా అమలు చేయలేదని ఆరోపిస్తూ ముదిరాజ్ కులస్తులు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతారనే సమాచారంతో నిజాంపేటకు చెందిన పలువురు ముదిరాజ్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులాన్ని బీసీ-ఏలోకి మార్చే ప్రక్రియను చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు. అరెస్టయిన వారిలో మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి, గెరిగంటి బాబు, జాల పోచయ్య, మాసుల కర్ణాకర్, శివకుమార్, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయురాలికి గ్రామస్తుల ఘన సన్మానం..



ప్రజాదివాస్

మెదక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న చిత్రియాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తాళ్లపల్లి శ్రావణిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ, విలువలు, సంస్కారం నేర్పిస్తూ, వారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ఆమె చేస్తున్న కృషిని గ్రామస్తులు అభినందించారు. ఇటీవల మెదక్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శ్రావణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం చిత్రియాల గ్రామానికి గర్వకారణమని గ్రామ సర్పంచ్ బైరి సురేష్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..



ప్రజాదివాస్

మెదక్ జిల్లా పాపన్నపేట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన కొత్తపల్లిలోని అనంతపద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా తహశీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో విష్ణువర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని అన్నారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోవద్దని సూచించారు. సమాజానికి గురువులే దిక్సూచి అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన 32 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన ఏడుగురు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాస్‌రావు, భూజాత, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పంతుల రాజు, బాలరాజు, ఎల్లం, దుర్గాప్రసాద్, భూషణం, సురేష్, రమేష్, బాలమల్లేష్, రాజశేఖర్, రఫీ, ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, నాగభూషణం, సాయి సిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశం ఐదవ రోజు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ప్రజాదివాస్



తెలంగాణ అసెంబ్లీ సమావేశం ఐదవ రోజు శుక్రవారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాను నిధుల మంజూరు విషయంలో కానీ నూతన కంపెనీలు పెట్టుబడుల విషయంలో కానీ పక్షపాత ధోరణి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి 20 ఏళ్లు గడుస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వానికి సహకారం అందించడం లేదు పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్ళినప్పుడు జిల్లా ప్రజా ప్రతినిధులను తీసుకువెళ్లాలని నిజామాబాద్ జిల్లాకు ఐటి పెట్టుబడులు ఇతర కంపెనీలు రావాలి అంటే చుట్టుపక్కల వసతులు ఉంటేనే వస్తాయని, విదేశాల నుంచి నిరుద్యోగ యువత స్వదేశాలకు వస్తున్నారని నిజాంబాద్ జిల్లా నుండి విదేశాల్లో విద్య కోసం అమెరికా వంటి దేశాలకు వెళ్లిన సుమారు పదివేల మంది విద్యార్థులు ఉద్యోగులు అక్కడున్న ఆంక్షలు వల్ల తిరిగి వస్తున్నారని వారికి ఉపాధి చూసే విధంగా కంపెనీలు ఏర్పాటు చేయాలని, వైయస్ అనుచరులు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్నారని వారు కనీసం వైఎస్ ప్రతిపాదించిన పనులను మంజూరు చేసే విధంగా చూడాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గతంలో కలిసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ కు నిధులు మంజూరు చేస్తామని తెలిపారని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు, అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కేంద్ర మంత్రి తెలిపినట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జక్రంపల్లి ఎయిర్పోర్ట్ కోసం ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.

# భీంగల్ పోలీస్ స్టేషన్‌ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

**– నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐ.పీ.ఎస్**

ప్రజాదివాస్

ఈరోజు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్, భీంగల్ పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ 1) పోలీస్ స్టేషన్ ను మొత్తం కలియ తిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు 2) రిసిప్షన్ సెంటర్ల పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 3) 5ఎ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు. 4) వాహనాల పార్కింగ్ చూసారు. 5) రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున , తప్పనిసరి హెల్మేట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. 6) గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని , ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు , దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. 7) సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు 8) గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిశీచాలని అన్నారు.




9) సిబ్బశీది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకొనరు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎ.సి.పి జె. వెంకటేశ్వర్ రెడ్డి , భీంగల్ సి.ఐ పొన్నం సత్యనారాయణ గౌడ్ , భీంగల్ ఎస్.ఐ శ్రీ సి.హెచ్. తిరుపతి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేటలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష

**– దీక్షలో పాల్గొన్న వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, ఓబీసీ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి...**

ప్రజాదివాస్





వరంగల్ జిల్లా నర్సంపేటలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, ఓబీసీ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి లు హాజరై మహానీయులు మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రి బాయి దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే జనగణలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 2025 మే నెలలో నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు తీసుకున్న నిర్ణయాన్ని తుంగలో తొక్కి కులగణన శాస్త్రీయమైన పద్ధతిలో చేయకుండా దేశ వ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలం చేర్చకుండా బీసీ కాలం లేకుండా, బీసీలకు అన్యాయం చేసిందని అన్నారు. రెండవసారి ఈ సంవత్సరం ఆగస్టు 17వ తేదీ నుండి జాతీయ జనగణన ప్రారంభించి కేంద్ర ప్రభుత్వం బీసీలను మళ్లీ మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జన గణనలో బీసీ కులాలకు ప్రత్యేక కాలం ఏర్పాటు చేసి బీసీల జనాభాను లెక్కించాలని అన్నారు దేశ జనాభాలో అత్యధిక ఉన్న బీసీ ఓబీసీ కుటుంబాల విరాళం వివరాలను ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు బీసీల జనాభా ఎంత ఉందో గణాంకాలు లేకపోతే జనాభా ప్రాతిపదికన విద్య ఉద్యోగం సంక్షేమ పథకాలు రాజకీయ ప్రాతినిధ్యం లో సరైన మాట ఎలా నిర్ణయించగలరు అని అన్నారు లేకపోవడం వల్ల బీసీలు సామాజిక ఆర్థిక విద్య మరియు రాజకీయ రంగాల్లో వెనుకబడే ప్రమాదం ఉందని కావున దేశవ్యాప్తంగా చేపడుతున్న జనగణలో ఓబీసీలకు ప్రత్యేక కాలం ఏర్పాటు చేసి కులగలను చేయాలని డిమాండ్ చేశారు. దీక్ష అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బొనగాని రవీందర్, బి ఆర్ పి పార్టీ రాష్ట్ర నాయకులు బుర్రి సాగర్ లు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు వనం మహేందర్, బి ఆర్ పి పార్టీ రాష్ట్ర నాయకులు బుర్రి సాగర్, సిపిఎం పార్టీ నాయకులు అనంతగిరి రవి, బహుజన నాయకులు ఈదుల కృష్ణ, జన్ను రవి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శులు మారబోయిన రాములు యాదవ్, సంగెం రమేష్, చీకటి ఓదేలు, బొనగాని రవీందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, దుగ్గొండి మండల కార్యదర్శి మోకిడే శ్రీకాంత్, మండల నాయకులు జినుకల కనుకమల్లు, ముదిరాజ్ సంఘం నాయకులు జినుకల కొమ్మాలు ముదిరాజ్, బీసీ నాయకులు కోండ్రోజు శ్రీనివాస్, కుండె రాజ్ కుమార్ యాదవ్, మేరుగు శంకర్ లింగం, వడిచర్ల రమేష్, ఓడపెల్లి గోవర్ధన్ లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు సీఐ బాబులాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

ప్రజాదివాస్

ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ జి. బాబులాల్ ని టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ బాబులాల్ కి శుభాకాంక్షలు తెలియజేసి, ఆత్మకూరు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్, ఆత్మకూరు టీడీపీ మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వరరావు, టీడీపీ యువత జిల్లా నాయకులు దండుగుల అశోక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

